క్లుప్తంగా

వైఎస్సార్ బీమా తక్షణ సహాయం



నగదు అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ కాంతారావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణంలోని కొండపాలెం సచివాలయం–3 పరిధికి చెందిన బంగారుబాబు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు వైఎస్సార్‌బీమా తక్షణ సహాయంగా రూ.10 వేలు గురువారం అందజేశారు. వార్డు మెంబర్ కిరణ్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ



గర్భిణికి పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న సర్పంచ్

చీపురుపల్లిరూరల్(గరివిడి): పౌష్టికాహార వారోత్సవాలను పురస్కరించుకుని గరివిడి మండలంలోని కోనూరు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గరివిడి ఐసీడీఎస్ పీఓ ఆరుద్ర, స్థానిక సర్పంచ్ బూడి శ్రీరాములనాయుడు గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, కాయగూరలను ఆహారంతో తీసుకోవాలని చెప్పారు. బిడ్డకు తల్లిపాలు అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎం.సుబ్బలక్ష్మి, ఎం.జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవత విగ్రహ ప్రతిష్ట



గ్రామస్తులతో కలిసి ఆలయానికి వెళ్తున్న ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు

శృంగవరపుకోట: మండలంలోని రేవళ్లపాలెంలో గ్రామదేవత బంగారమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఆయన భార్య వైస్ ఎంపీపీ సుధారాజుతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.సర్పంచ్ జె.కృష్ణమ్మ, పెద్దల నేతృత్వంలో గ్రామస్తులు, మహిళలు పెద్దసంఖ్యలో ఆలయానికి ఘటాలు, కలశాలతో వెళ్లి ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్నారు.

వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న న్యాయవాది కామేశ్వరరావు, బీఎం రాజు

శృంగవరపుకోట: లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక ఎల్ఐసీ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ రాజు నేతృత్వంలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎల్ఐసీ ఉద్యోగులు, ఏజెంట్లకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు స్థానిక న్యాయవాది ఎం.కామేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఎల్ఐసీ విశ్రాంత ఉద్యోగులు, ఏజెంట్లు, డీఓలు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాలయ వార్షికోత్సవం



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

వేపాడ: మండల కేంద్రంలోని కృష్ణాలయం వార్షికోత్సవాన్ని గోపాలకృష్ణ యాదవ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు సాయి శర్మ ,వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త రావర్తి ప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రుక్మిణీ,సత్యభామ సమేత గోపాలకృష్ణ కల్యాణం నిర్వహించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



వి.ఆర్.పాలెంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

జామి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలన్నీ అందుతున్నాయని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని తాండ్రంగి గ్రామంలో సచివాలయం, వి.ఆర్.పాలెం లో రైతుభరోసా కేంద్రం, సచివాలయం భవనాలను గురువారం ప్రారంభించారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారుల కు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశాక ప్రభుత్వ సేవల కోసం ప్రజలకు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పని తప్పిందని అన్నా రు. గ్రామాల్లోనే అన్ని సేవలు లభిస్తున్నాయని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పశుదాణా అందిస్తున్నామని, ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు.గతంలో విత్తనాల కోసం మండల కేంద్రాల్లోని వ్యవసాయ కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. త్వరలో పూర్తి స్థాయిలో రిజిస్ట్రేషన్లు కూడా సచివాలయాల్లో అందుబాటులోకి వస్తాయని చెప్పారు. రూపాయి అవినీ తికి తావులేకుండా సచివాలయాల ద్వారా ప్రభు త్వ సేవలందిస్తున్నామని అన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేసి, మౌలికసదుపాయాలను మెరు గుపరుస్తున్నామని పేర్కొన్నారు. చదువుతోనే పేదల తలరాతలు మారుతాయన్నది సీఎం జగన్ విశ్వాసమని, అందుకే స్కూల్ నుంచి ఉన్నత చదువుల వరకు విద్యార్థులకు అమ్మ ఒడి, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యాదీవెన తదితర పథకాల ద్వారా అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నారని చెప్పారు.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆ పార్టీ నాయకులు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించారే తప్ప అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచన చేయలేదని ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చేసిన అవినీతిని ఐటీ శాఖ బట్టబయలు చేసిందన్నారు. జెడ్పీటీసీ గొర్లె సరయు, గజపతినగరం ఏఎంసీ చైర్మన్ వేముల ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, మండల జేసీఎస్ కన్వీనర్ శీరెడ్డి చందునాయుడు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, తాండ్రంగి, వి.ఆర్.పాలెం సర్పంచ్‌లు కరక వందన, చుక్క లక్ష్మి, ఎంపీటీసీలు విజయలక్ష్మి, రాయవరపు సత్యం, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఎన్నింటి శేషు, నాయకులు గేదెల రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఈ -క్రాప్ నమోదు తప్పనిసరి



వరి సస్యరక్షణ చర్యలను రైతులకు వివరిస్తున్న ఏఓ రఘునాథ్

చీపురుపల్లిరూరల్: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలన్నీ తప్పనిసరిగా ఈ–క్రాప్ నమోదు చేసుకోవాలని ఏఓ సీహెచ్.రఘునాథ్ రైతులకు సూచించారు. వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కర్లాం గ్రామంలో వరి పంటను గురువారం ఆయన పరిశీలించారు. పంటను ఆశించే తెగుళ్లు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతుకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల వివరాలను ఈ–క్రాప్‌లో నమోదు చేసుకుంటేనే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటకు నష్టం వాటిల్లితే ఇన్‌పుట్ సబ్సిడీ కింద పరిహారం అందుతుందన్నారు. అలాగే ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఏఓ వెంట వీఏఏ రాఘవ, స్థానిక నాయకుడు బాణాన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు

కొత్తవలస: స్థానిక సబ్ పోస్టాఫీస్‌లో ఇక నుంచి ఆధార్ సేవలు అందించనున్న ట్లు పోస్ట్‌మాస్టర్ డి.సత్యనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఆధార్ నమోదు చేసుకునేవారికి ఉచితంగా సేవలు అందిస్తామని, పేరు, ఇంటి పేరు మార్పు, ఫోన్ నెంబర్ లింక్ చేయడం తదితర సేవలకు రూ. 50, ఫొటో మార్పు, బయోమెట్రిక్ మార్పు తదితర సేవలకు రూ.100 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సేవలను మండల వాసులు వినియోగించుకోవాలని సూచించారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

వేపాడ: సచివాలయా సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, ప్రజలు అందించే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓ బి.ఎస్.ఎస్.కూర్మనాథ్ పట్నాయక్ సూచించారు. జాకేరు సచివాలయంలో సిబ్బందితో గురువారం ఆయన సమావేశమయ్యారు. పీఎం విశ్వకర్మ పథకంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ–క్రాప్ నమోదు,ఓటీఎస్, ఈ–సర్వేసులు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులపై చర్చించారు.

నేడు ఇసుక వేలం

శృంగవరపుకోట: అక్రమంగా తరలిస్తున్న కేసుల్లో సీజ్ చేసిన ఏడు టన్నుల ఇసుకను ఎస్.కోట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్ఐ తారకేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు వేలం ప్రారంభమవుతుందని, ఔత్సాహికులు వేలం పాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

వీఓఏలకు శిక్షణ

వేపాడ: ఫైనాన్సియల్ మేనేజ్మెంట్‌పై వీఓఏలకు, డ్వాక్రా సంఘాల సభ్యులకు రెండురోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం ప్రారంభమైంది.సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తీసుకోవాల్సిన చర్యలు, రుణాలు తీసుకోవడం , చెల్లించడం, రికార్డుల నిర్వహణపై వెలుగు ఏరియా కో–ఆర్డినేటర్ ఎన్.ఆదయ్య అవగాహన కల్పించారు. ఏపీఎం ఆర్.శ్రీనివాసరావు, సీసీలు పాల్గొన్నారు.

‘గడప గడప’ పనులు త్వరగా ప్రారంభించాలి



సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: మండలంలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం పూర్తయిన సచివాలయాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ఈనెల 15 లోగా ప్రారంభించి, త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదేశించారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 14 సచివాలయాల పరిధిలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ పూర్తయిందని చెప్పారు. అయా సచి వాల యాల్లో ప్రతిపాదించిన పనుల్లో చాలావరకు నేటికీ చేపట్టకపోవడంపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై అసహనం వ్యక్తం చేశారు. పనులకు సంబంధించి గ్రామస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తనకు కానీ, ఎంపీపీకి కాని సమాచారం ఇస్తే పరిష్కరిస్తామని అన్నారు. అలాగే జగనన్న లేఅవుట్, సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. ఎంపీపీ సత్యవంతుడు, డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు, ఏఈ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎం.జగ్గుబాబు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి సందడి



చీపురుపల్లిరూరల్(గరివిడి): వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉట్టికొట్టే పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టే పోటీలను ప్రారంభించారు. నాయకులు బమ్మిడి అప్పలస్వామి, బమ్మిడి కార్తీక్, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, వలిరెడ్డి లక్ష్మణ, ఇప్పిలి అనంతం,బెల్లాన వంశీకృష్ణ పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ కేంద్రాల్లో..

చీపురుపల్లి/ గుర్ల: చీపురుపల్లి, గుర్ల మండల కేంద్రాల్లోని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కేంద్రాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీపురుపల్లిలో కేంద్రం ఇన్‌చార్జి బీకే శాంతి ఆధ్వర్యంలో చిన్నారులకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. గుర్లలో శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో చిన్నారులు సందడి చేశారు.వైఎస్సార్‌సీపీ నాయకులు ఇజ్జిరోతు ప్రసాద్, రౌతు సత్యనారాయణ, ముద్దాడ దినేష్‌పాల్గొన్నారు.



చీపురుపల్లి: బ్రహ్మకుమారీస్ కేంద్రంలో బహుమతులతో శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులు

రవీంద్ర భారతిలో..

కొత్తవలస: స్థానిక రవీంద్ర భారతి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ఉట్టికొట్టే పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సి.నిషాకుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కొత్తవలస: కృష్ణుడు, గోపికల వేషధారణలో రవీంద్ర భారతి స్కూల్ చిన్నారులు



జామి: కుమరాం ఐశ్వర్యలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కృష్ణపరమాత్ముడికి ఊంజల్ సేవ



గుర్ల: ఓం శాంతి నిలయంలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

ఐశ్వర్య లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

జామి: కుమరాం కల్యాణ్‌నగర్‌లోని ఐశ్వర్యలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే భీమసింగి సుగర్‌ఫ్యాక్టరీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు



పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారుకు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- ‘గడప గడపకు మన ప్రభుత్వం’లో ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాలు అమలు చేస్తున్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో రెండో రోజు గురువారం ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పథకాల ద్వారా కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో 99 శాతం సీఎం జగన్ అమలు చేశారని, ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ఇళ్లకు వెళ్లి తెలుసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యేలను ఆదేశించారన్నారు. గతంలో ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలోనే కనిపించే వారని నేడు జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నారని అన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తున్నామని చెప్పారు. పార్టీలకతీతంగా అర్హులకు పథకాలను అందిస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునా యుడు, ఎంపీపీ సత్యవంతుడు, కొత్తవలస ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, స్థానిక సర్పంచ్ నౌడు అరుణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగ్గుబాబు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, స్థానిక నాయకులు నౌడు శ్రీను, స్వప్న కుమారి, గండి శ్రీరామూర్తి నాయుడు, బొద్దు శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలకు అర్హతే ప్రామాణికం



బొండపల్లి: లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



దత్తిరాజేరు: దత్తి సచివాలయంలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

బొండపల్లి: అర్హతే ప్రామాణికంగా, పార్టీలకతీతంగా పథకాలు, పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ చల్లా చలం నాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు అన్నారు. మండలంలో 298 మందికి నూతనంగా మంజూరైన పింఛన్లను స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బొద్దల చిన్నం నాయుడు, మీసాల తులసీరాం, గొట్లాం, రాచకిండాం పీఏసీఎస్‌ల చైర్మన్‌లు మహంతి రమణ, గొల్లు సతీష్, సర్పంచ్ లు కర్రోతు శ్రీనివాసరావు, నెట్టి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

పార్టీలతో సంబంధం లేదు ..

దత్తిరాజేరు: కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పథకాలు అందుతున్నాయని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని దత్తి, పోరలి గ్రామ సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కడుబండి రమేష్‌నాయుడుతో కలిసి లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలో 260 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని,10వ తేదీలోగా అందరికీ పింఛన్ అందజేస్తామని చెప్పారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తలారి రామస్వామి, బోడసింగి సత్తిబాబు, రాపాక కృష్ణార్జున్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు చర్యలు



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి ఆరోగ్యంపై ఆరా తీస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

బొండపల్లి: రక్తహీనత సమస్యతో బాధపడుతున్న బాలింతలు, చిన్నారులను గుర్తించి, వారిపై ప్రత్యేక దృష్టి సారించి, రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్ఓ) ఎస్.భాస్కరరావు వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అంబటివలస గ్రామంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో గురువారం ఆయన తనిఖీలు చేశారు. కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలపై సిబ్బందిని ఆరా తీశారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు, పాఠశాలలను ప్రతీ వారం తప్పని సరిగా సందర్శించి చిన్నారులు, విద్యార్థులకు వైద్య తనిఖీలు చేయాలని చెప్పారు. రక్తహీనత సమ స్య ఉన్నవారిని గుర్తిం చి, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. అనంత రం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని డీఎంహెచ్ఓ సందర్శించారు. ఆయన వెంట సీహెచ్ఓ వి.రాజగోపాల్, హెల్త్ ఎడ్యుకేటర్ విశ్వేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిత్ర, శత్రు పురుగులపై అవగాహన

శృంగవరపుకోట: వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా ఏఓ కె.రవీంద్ర ఆధ్వర్యంలో సంతగవిరమ్మ పేట గ్రామంలో గురువారం వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, మిత్ర పురుగులు, శత్రు పురుగులను గుర్తించడాన్ని వివరించారు. రైతులు సేకరించిన పురుగులను మిత్ర పురుగులు, శత్రు పురుగులుగా విభజించి చూపారు. వరిని ఆశించే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వీఏఏలు రవిచంద్రకుమార్, వివేక్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



ఆలయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

జామి: భీమసింగి వేంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గజపతిన గరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. భీమసింగి సుగర్‌ఫ్యాక్టరీ వద్ద ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆలయ కల్యాణ మండపాన్ని రూ.20 లక్షలతో ఆధునీకరించేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ మండపాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించి, సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా అద్దెలు నిర్ణయించాలన్నారు. సుగర్ ఫ్యాక్టరీ ఎండీ విక్టర్‌రాజు, గజపతినగరం ఏఎంసీ చైర్మన్ వేమల ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, ఆలయకమిటీ సభ్యులు పాండ్రంకి సంజీవి, పిన్నింటి ఆదిలక్ష్మి, ఫణిబాబు, తోట మధుసూదనరావు, రాష్ట్ర గ్రీనింగ్ అండ్‌బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ సీహెచ్.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.